విద్యావిధాన పత్రం ప్రకటించాలి

- విద్య ప్రయివేటీకరణపై ప్రభుత్వ వైఖరేంటి?
- విద్య ప్రభుత్వ రంగంలోనే ఉండాలి
- ఎస్ఎఫ్ఐ విద్యార్థి మహాగర్జన ధర్నాలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

మహాధర్నాలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యావిధాన పత్రం ప్రకటించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి అధ్యక్షతన శుక్రవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి మహాగర్జన నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ మెస్ ఛార్జీలను పెంచుతూ జిఒ జారీ చేస్తామన్న సర్కారు ఆ హామీ నిలబెట్టుకోవాలని కోరారు. ప్రయివేటీకరణ పెరిగితే విద్యలో నాణ్యత లోపించి కేవలం పట్టాలు వస్తాయని తెలిపారు. ఉద్యోగం, ఉపాధి, సొంతంగా ఆలోచించే శక్తి లేక యువత నిర్వీర్యమవుతుందని హెచ్చరించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేండ్లలో విద్యా రంగాన్ని ధ్వంసం చేసిందనీ, ప్రయివేటీకరణ వైపే నిలిచిందని విమర్శించారు. విద్యా ప్రయివేటీకరణపై రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ధనవంతులకే చదువు దక్కేలా బీజేపీ ప్రభుత్వం తెచ్చిన "జాతీయ విద్యా విధానం -2020"ను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. యూనివర్సిటీ వీసీల నియామకాన్ని ఆలస్యం చేయడం మంచిది కాదని హితవు పలికారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను ఉచిత కోర్సులుగా మార్చాలని కోరారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు రూ.8 వేల కోట్లు, మెస్ ఛార్జీలు రూ.5 వేల కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.

యువ దంపతుల వలసలు గ్రామాల నుంచి పట్టణాలకు పెరిగాయనీ, దీంతో పాఠశాల విద్యనభ్యసించే విద్యార్థుల సంఖ్య అక్కడే ఎక్కువగా ఉందని తెలిపారు. దానికి అనుగుణంగా విద్యావ్యవస్థలో మార్పులు తేవాలనీ, ప్రభుత్వ బడుల సంఖ్యను పెంచాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. విద్య ప్రభుత్వరంగంలోనే ఉండాలన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని సూచించారు. విద్యావ్యవస్థ పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలో 1.10 లక్షల మంది విద్యార్థులకు ఒక ఎంఈవో ఉంటే, భూపాలపల్లి పలిమేల మండలంలో 800 మందికి ఒక ఎంఈవో ఉన్నారనీ, దీనికి హేతుబద్ధత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. విద్యాశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించి, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

యుటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ రాష్ట్రంలో 3,664కు పైగా యుపిఎస్ పాఠశాలలు విలీనం పేరుతో మూసేయాలని ప్రతిపాదనలు వచ్చాయనీ, దీనివలన పేద విద్యార్థులు నష్టపోతారని తెలిపారు. ఈ ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ చేస్తున్న పోరాటానికి ఆయన మద్దతు ప్రకటించారు.

పేరుకే ప్రజా ప్రభుత్వం : ఆర్.ఎల్.మూర్తి

ప్రజా ప్రభుత్వం పేరు మీద విద్యారంగాన్ని అమ్ముకునే కుట్ర జరుగుతున్నదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి విమర్శించారు. కాదంటే సీఎం రేవంత్ రెడ్డికి విద్యార్థుల వద్దకు వచ్చి సమాధానం చెప్పాలని కోరారు. సమస్యలు పరిష్కరించకుంటే సచివాలయం ముట్టడికి సిద్ధమని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకునిగా, ఎంపీగా విద్యార్థులకు భరోసా ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి అదే విద్యార్థులకు ఇప్పుడు అపాయింట్ మెంట్ ఇవ్వడం లేదని విమర్శించారు. 38 మంది గురుకుల విద్యార్థులు చనిపోయారనీ, దొడ్డు బియ్యం, నాణ్యత లేని ఆహారం, విద్యార్థులకు వేధింపులు, కులం పేరుతో వివక్ష, తాగునీటి కోసం తిప్పలు పడుతుంటే ప్రజా ప్రభుత్వం ఎక్కడుందని ప్రశ్నించారు. వెంటనే విద్యారంగంపై సమీక్షించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకపోతే భవిష్యత్ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. సీఎం రేవంత్ రెడ్డి తమ దగ్గరకు రావడం లేదనీ, తామే సీఎం దగ్గరికి వెళ్లి తేల్చుకుంటామని హెచ్చరించారు. బతుకమ్మ పండుగలోపు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

టీపీటీఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ అయిత విజయ్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ సంఘీభావం తెలిపారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రజినీకాంత్, శ్రీకాంత్ వర్మ, సంతోష్, శంకర్, ప్రశాంత్, వీరభద్రం, పూజా రాష్ట్ర సహాయ కార్యదర్శులు కిరణ్, మమత, అశోక్ రెడ్డి, శంకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఓవరాక్షన్ : బలవంతపు అరెస్టులు

ధర్నా అనంతరం పలువురు విద్యార్థులు సచివాలయం వెళ్లి విద్యారంగ సమస్యలపై ప్రభుత్వానికి విన్నపం చేసేందుకు బయలుదేరగా, దీంతో కొద్ది పోలీసులు రంగంలోకి దిగి వారిని నిలువరించేందుకు ప్రయత్నించారు. దీంతో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎల్.మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు పోలీసులకు నచ్చజెప్పేందుకు ప్రయత్నించారు. కొద్ది మందిమి ప్రతినిధి బృందంగా వెళ్లి ప్రభుత్వానికి శాంతియుతంగా విన్నవిస్తామని చెప్పే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ పోలీసులు వినిపించుకోలేదు. కేవలం ధర్నాకు మాత్రమే అనుమతి ఉందంటూ ఆపేశారు. శాంతియుతంగా విద్యారంగ సమస్యలు చెప్పుకుంటామంటూ నాయకులు చెప్పారు. దీంతో తామేమీ ఛలో సెక్రటరియేట్ చేయబోవడం లేదంటూ మూర్తి పోలీసులకు తన అసంతృప్తిని తెలియజేసి వెనుతిరిగేలోపే మూర్తితోపాటు రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర, జిల్లాల నాయకులను బలవంతంగా అరెస్టు చేశారు. పోలీసుల అక్రమ అరెస్టును నిరసిస్తూ విద్యార్థి నాయకులు పలువురు రోడ్డుపై బైఠాయించారు. కొంత మందిని ఎత్తుకెళ్లిన పోలీసులు, మరి కొంత మందిని బలవంతంగా ఈడ్చుకెళ్లారు. కొంత మందికి దెబ్బలు తగలగా, మరికొంత మందికి గాయలయ్యాయి.

ప్రమాదానికి గురైన బస్సులు

ప్రమాదంలో గాయపడిన విద్యార్థిని

బివిఆర్ఐటి కాలేజీ బస్సుల ఢీ

- డ్రైవర్ మృతి
- 15 మంది విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన రెండు బస్సులు ఎదురెదురుగా ఢీకొనడంతో ఒక బస్సు డ్రైవర్ మృతి చెందారు. మరో బస్సు డ్రైవర్‌తోపాటు 15 మంది విద్యార్థులు గాయపడ్డారు. ఈ సంఘటన శుక్రవారం చోటచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఓ బస్సు విద్యార్థులను తీసుకొని హైదరాబాద్ నుంచి కళాశాలకు వెళుతున్న క్రమంలో అదే కళాశాలకు చెందిన మరో బస్సు కళాశాల నుంచి నర్సాపూర్ పట్టణానికి వస్తున్నది. మార్గ మధ్యలోకి రాగానే నర్సాపూర్-సంగారెడ్డి ప్రధాన రహదారిలో గల ఆనంద్ గార్డెన్ సమీపంలో కళాశాల వైపు వెళ్లే బస్సు డ్రైవర్ ఓ ఆటోను తప్పించబోయాడు. అదే సమయంలో ఎదురుగా వస్తున్న ఖాళీ బస్సును ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో బీరంగూడకు చెందిన నాగరాజు (50) అనే బస్సు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు కాగా నర్సాపూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. కొల్చారం గ్రామానికి చెందిన మరో డ్రైవర్ యాదగిరి బస్సు స్టీరింగ్ వద్ద ఇరుక్కుపోయి కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరితోపాటు బస్సులో కళాశాలకు వస్తున్న 15 మంది విద్యార్థులకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సంగారెడ్డిలోని ఎమ్మెన్నార్ ఆస్పత్రికి తరలించారు. సిఐ జాన్ రెడ్డి, ఎస్ఐ లింగం సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. కాగా, ఈ ప్రమాదంతో నర్సపూర్- సంగారెడ్డి ప్రధాన రోడ్డు గుండా వెళ్లే భారీ వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులకు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు దాదాపు రెండు గంటల సమయం పట్టింది.

డిప్యూటీ సిఎం ఇంట్లో చోరీ

- పశ్చిమ బెంగాల్ ఖరగ్‌పూర్‌లో నిందితులు అరెస్ట్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క ఇంట్లో దొంగలు పడ్డారు. ఈ కేసుకు సంబంధించి పశ్చిమ బెంగాల్‌లోని ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో ఇద్దరు నిందితులను బెంగాల్ పోలీసులు అరెస్టు చేసినట్టు ఖరగ్‌పూర్ జీఆర్పీ ఎస్పి దేబశ్రీ సన్యాల్ తెలిపారు. వివరాల్లోకెళ్తే.. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ రోడ్ నెంబర్14లో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క నివాసం ఉంది. ఆయన కుటుంబం ప్రస్తుతం ప్రగతి భవన్‌లో ఉంటుండటంతో ఈ ఇంటికి అప్పుడప్పుడు మాత్రమే కుటుంబ సభ్యులు వచ్చి వెళుతున్నారు. ఇదే అదునుగా భావించిన బీహార్‌కు చెందిన దొంగలు.. రోషన్ కుమార్ మండల్, ఉదయ్ కుమార్ ఠాకూర్.. ముందస్తు పథకం రచించారు. అందులో భాగంగా డిప్యూటీ సిఎం ఇంట్లో సుమారు రూ.2 లక్షల నగదు, 100 గ్రాముల బంగారం, విదేశీ కరెన్సీ చోరీ చేశారు.

ఈ మేరకు ఈ నెల 24న బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు అందింది. వేస్ట్ జోన్ డిసిపి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్‌గా ఏర్పడ్డారు. ఆ ప్రాంతంలోని సిసి ఫుటేజీ ఆధారంగా నిందితుల కోసం గాలించారు. రైల్లో పశ్చిమ బెంగాల్‌కు పారిపోయిన విషయం తెలుసుకున్న పోలీసులు.. ఆ రాష్ట్ర పోలీసుల సహాయంతో ఖరగ్‌పూర్ రైల్వే స్టేషన్‌లో నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి నగదు, బంగారం, విదేశీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. స్థానిక కోర్టులో నిందితులను హాజరుపరిచి హైదరాబాద్‌కు తీసుకొస్తున్నట్టు ప్రస్తుతం డిప్యూటీ సిఎం అమెరికా పర్యటనలో ఉన్నారు.

వై-సన్ ఛాలెంజ్ విజేతలకు అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి - హైదరాబాద్

పట్టణ జీవనాన్ని మెరుపర్చడమే లక్ష్యంగా స్మార్ట్ సిటీ లివింగ్ ల్యాబ్, సిలికాన్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో వై-సన్ ఛాలెంజ్ నిర్వహించారు. ఇందులో నెగ్గిన జట్లకు అవార్డులు అందజేశారు. గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ (ఐఐఐటీ-హెచ్)లో ఏర్పాటు చేసిన అవార్డుల కార్యక్రమంలో విజేతలను ప్రకటించారు. అనంతరం అగ్రశ్రేణి జట్లకు రూ.8 లక్షల విలువైన నగదు బహుమతులు అందజేశారు. ఈ పోటీలకు 266 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో పది ఫైనలిస్ట్ జట్లను ఎంపిక చేశారు. విజయవాడకు చెందిన 'టీమ్ డిబిఆర్ ఇన్నోవేటివ్' సహా ఆరు ఎస్ఎంఇలు, విద్యార్థుల జట్లు నాలుగు ఎంపికయ్యాయి.

రాజకీయ కక్షతోనే పొంగులేటి ఇంటిపై ఇడి దాడులు

- టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాజకీయ కక్షతోనే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిపై ఇడి దాడులను నిర్వహిస్తున్నదని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో తనను కలిసి విలేకర్లతో ఆయన మాట్లాడారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీ లోపాయకారి ఒప్పందంలో భాగంగా ఈ దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. 2014 నుంచి ఇడి జరిపిన దాడుల్లో 96శాతంపైగా ప్రతిపక్షాల మీద జరిగిన దాడులేనని గుర్తు చేశారు. రాజకీయంగా లబ్ది పొందేందుకే ఫేక్, పాల్స్ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టేందుకే ఇడి, సిబిఐ వంటి సంస్థలను ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. రాజ్యాంగంపై తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. ఈడీ దాడులను తాము రాజ్యాంగ బద్ధంగా ఎదుర్కొంటామన్నారు. హైడ్రాతో నష్టపోతున్న పేద వర్గాలను ప్రభుత్వం ఆదుకుంటుందనిఇ పదేండ్లలో బిఆర్ఎస్ చేసిన రుణమాఫీ సొమ్మెంత? తొమ్మిది నెలల్లో తమ ప్రభుత్వం చేసిన రుణమాఫీ సొమ్మెంత? అనేది చర్చించేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

శ్రీ చైతన్య కాలేజీలో ఫుడ్ పాయిజన్

- రహస్యంగా విద్యార్థులకు చికిత్స
- ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు
- మాదాపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి ఘటన
- కాలేజీ ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీలోని చంద్రనాయక్ తండాలో శ్రీ చైతన్య అక్షర క్యాంపస్‌లో ఇంటర్ విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయింది. దాంతో కళాశాల యాజమాన్యం విద్యార్థినుల తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా క్యాంపస్‌లోనే రహస్యంగా వారికి చికిత్స అందించింది. ఈ ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు, విద్యార్థి సంఘాల నాయకులు తెలిపిన వివరాల ప్రకారం.. కొద్దిరోజులుగా క్యాంపస్‌లో సుమారు 150 మంది వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నారు. ఇదే విషయాన్ని యాజమాన్యానికి చెప్పినా పట్టించుకోలేదు. ఈ క్రమంలోనే క్యాంపస్‌లో విద్యార్థినులకు సరైన భోజనం కూడా పెట్టలేదు. దాంతో ఒకవైపు జ్వరం.. మరోవైపు సరిగా తిండి లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అప్రమత్తమైన క్యాంపస్ యాజమాన్యం రహస్యంగా విద్యార్థినులకు క్యాంపస్‌లోనే చికిత్స అందిస్తోంది. ఆందోళనకరంగా ఉన్న వారిని.. తల్లిదండ్రులను రప్పించి ఇంటికి పంపిస్తున్నారు.

కాలేజీ ఎదుట విద్యార్థి సంఘాల ఆందోళన

విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న పలు విద్యార్థి సంఘాల నాయకులు కాలేజీ ఎదుట ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ చైతన్య, నారాయణ లాంటి బడా కార్పొరేట్ కాలేజీలు ఫీజులు తీసుకోవడం మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల తిండి, చదువు మీద లేదని ఆరోపించారు. కొద్దిరోజులుగా పెద్ద మొత్తంలో ఈ క్యాంపస్‌లో ఉన్న విద్యార్థినులకు వైరల్ ఫీవర్ వస్తుందని, అయినా సరైన తిండి పెట్టలేదన్నారు. కాలేజీలో నాణ్యమైన ఆహారం అందించకపోవడంతో విద్యార్థినులు తరచుగా అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాలేజీకి రూ.2 లక్షల జరిమానా

శ్రీ చైతన్య కాలేజీపై.. జిహెచ్ఎంసి ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఫుడ్ పాయిజన్ కారణంగా 100 మందికిపైగా విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంతో విషయం తెలుసుకున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు క్యాంపస్‌ను సందర్శించారు. కాలేజీ, మెస్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కాలేజీ యాజమాన్యానికి రూ.2 లక్షలు జరిమానా విధించారు.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ 2వ అధనపు జిల్లా వారి కోర్టులో ఏలూరు
A.S.No. 21/2024
Between:
గుండపనేని వెంకటేశ్వరరావు వగైరాలు ..**అప్పీలెంట్స్**
మరియు
కొడాలి శివ నాగేశ్వరరావు వగైరాలు ..**రెస్పాండెంట్స్**
5వ రెస్పాండెంట్: శ్రీమతి పగడాల వనజ జహాంగీర్, W/o. (లేటు) జహాంగీర్, D.No. 1-6-2/2/65/107/19, 1st వార్డు, 9వ సర్కిల్, గంగపుత్రకాలనీ, హైదరాబాద్, తెలంగాణారాష్ట్రం.
పై పేర్కొన్న 5వ రెస్పాండెంట్, పై గ్రంధంలో శ్రీ కోర్టు వారి అప్పీలు నోటీసులు తీసుకొనుటలో జాప్యం చేస్తున్నందున శ్రీ కోర్టు వారి ఆదేశానుసారం ఈ ప్రకటన జారీ చేయడమైనది. పై పేర్కొన్న 5వ రెస్పాండెంట్ **ది.03-10-2024వ తేది ఉదయం 10-30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై పై గ్రంధంలో తగురీతిలో సంజాయిషి యిచ్చుకోవలెను. లేని ఎడల మీ పరోక్షమందు పై కోర్టు వారు తగు విచారణ గావించి తగురీతిలో ఆర్డర్స్ పాస్ చేయుదురని ఇందుమూలంగా తెలియచేయడమైనది.
N.V. SATYANARAYANA
Advocate, Eluru
Cell: 94403 76655
Eluru
Dt. 26-09-2024.

In The Court of The Senior Civil Judge : Kandukur
I.A.No. 897/2023
O.S.No. 137/2016
Kallu Chinnapa Reddy
and others - Petitioners / Plaintiffs
Vs
Kallu Chirra Reddy
and others - Respondents/ Defendants
To,
R16. **Subbamma,** W/o **Sudhakar Reddy,** D/o **Zaddu Koti Reddy,** Saluru Camp, Bodhan Taluk, Nizamabad Dt. T.G. Pin Code: 503135.
పై నంబరున పిటీషనర్స్ / వాదులు మీ మీద పిటీషను పరిహారముల నిమిత్తం పిటీషన్ (Under Order 1, Rule 10(2) and Section 151 of C.P.C.) దాఖలు చేసినందుకు మీకు నోటీసు నిమిత్తం **తే04-10-2024ది** కి వాయిదా వేసియున్నారు. వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 04-10-2024
కందుకూరు.
వై. సాంబశివరావు
పిటీషనర్స్ / వాదులు తరపు అడ్వకేట్
కందుకూరు.

మహారాజశ్రీ
సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు
మార్కాపురం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్
హెచ్.ఎం.ఓ.పి. నెం: 60/2024
బిట్వీన్
రొడ్డా బాల వెంకటేశ్వర్లు .... వాది
వర్సెస్
రొడ్డా క్రిష్ణ కుమారి అలియాస్ కావేటి క్రిష్ణ కుమారి ... ప్రతివాది
టు,
రొడ్డా క్రిష్ణ కుమారి అలియాస్ కావేటి క్రిష్ణ కుమారి
భర్త: రొడ్డా బాల వెంకటేశ్వర్లు,
తండ్రి: కావేటి శ్రీనివాసులు, హిందూ,
వయసు: 35 సం॥, నివాసం: ప్లాట్ నెం: 360,
ఎపిహెచ్‌బి కాలనీ, మౌలాలి,
సికింద్రాబాద్-500040, తెలంగాణ రాష్ట్రం.
పైన తెలిపిన పిటీషనర్ ప్రతివాది నుండి విడాకులు కోరుతూ శ్రీయుత సీనియర్ సివిల్ జడ్జి మార్కాపురం కోర్టు, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ నందు డైవర్స్ పిటీషన్ ఫైల్ చేసినందున ఇందు విషయమై ప్రతివాదికి ఎటువంటి ఆక్షేపణలున్న యెడల తేదీ: 17-10-2024 ఉదయం 10 గంటలకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టు నందు హాజరై వారి మనవిచేసుకోవలసినది. లేని యెడల సదరు విషయమై ప్రతివాదికి పరోక్షముగ తీర్మానము చేయుదురని తెలియజేయడమైనది. ప్రతివాదికి ఎన్నిసార్లు సమన్లు పంపిననూ ఏదో ఒక కారణం చేత ప్రతివాదికి సమన్లు అందనందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.
వై.విజయ్ వర్ధన్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: **9966776653.**

IN THE COURT OF THE HON'BLE XXII JR. CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S.NO. 5504 OF 2023
Between:
Radiant Systems (India) Pvt. Ltd.. Rep. by its Associate Director. Mr. B.Satyanarayana, H.No.8-2-120/113, 3rd Floor. Block-C Sanali Info Park, Road No.2, Banjara Hills, Hyderabad-500034.
...Plaintiff
AND
Thothala Sheshu Raj & others
... Defendants
To
D3 Sri G.Prakash Rao S/o. G.Kalyan Rao Aged about 52 Years, Occ: Pvt. Employee Goel Enterprises, Vimbri Pvt. Ltd, Ranigunj, Secunderabad-500003.
It is hereby notified that the Plaintiff filed the above Suit against you for recovery of amount and the above OS NO 5504 of 2023 is posted to 28-10-2024 for your appearance.
Therefore, you are hereby requested to appear on 28-10-2024 at 10.30AM before the above said court in the above matter, failing which the matter will be decided ex-parte.
BY ORDER
K.GOPAL
G.L.NARENDER
A.V. NARAYANA RAO
R.VIJAYA LAKSHMI
Advocates
#2-3-512/105, Bapunagar, Amberpet, Hyderabad-13.

IN THE COURT OF THE HONBLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD.
I.A.No: 202 OF 2024
IN
O.S.No.1113 of 2024
Between:-
Pusa Manemma, W/o Late Pusa Bixapathi, D/o Late Tadem Balaiah, Age:50 Years, OCC: Housewife R/O. H.NO.8-3-228/158/3, Rahamathnagar, Yousufguda, Hyderabad.500045.
Petitioner/Plaintiff.
AND
R4) Tadham Sharadha, W/o Late Tadham Mallesham, Age:65 Years, OCC: house wife. R/O. H.NO.2-3-603/10/A, Patelnagar, Amberpet. Hyderabad. 500013.
R5) Tonta Mallesh, S/o Tonta Mallaiah, Age:60 Years, OCC: employee
R6) Tadham Dayanand S/o Late Tadham Mallesham, Age.37 Occ.Pvt. employee.
R7) Tadham Mahesh, W/o Tadham Mallesham, Age.330cc.Pvt.employee R5 to R7 are R/O. H.NO.1-8-46/168, Shivakranthinagar, MCH Colony. New Premnagar, Amberpet, Hyderabad. 500013.
R8) Tadham Shivakumar, S/o Tadham Mallesham, Age.26 Occ.Pvt.employee both are R/O. H.No.2-3-603/10/A, Patelnagar, Amberpet. Hyderabad. 500013.
Respondents/Defendants.
Whereas the above named Petitioner/ Plaintiff filed the above suit against you and others for partition, separate possession and declaration, of Registered Sale Deed null and void and the above I.A. posted on 14-10-2024 at 10.30 A.M. for your appearance, either in person or through Counsel, failing which the petition will be heard and decided on merits in your absence.
(By order of the Court)
V.L.NARSIMHARAO VANAM
VINODKUMAR
Advocates
#Flat No. G3, HNo.4-176/4, Raghavendra Residency, Sri Satya Sai Nagar, Jillelguda, Balapur, Hyderabad.
Ph:- 9866228250

IN THE COURT OF HON'BLE Vth JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, HYDERABAD
O.S. NO. 4564 OF 2024
Between:
1. Mr. Bannenolla Mallaiah S/o. Late B. Muddaiah Aged about 85 years Occ: Retd.
2. Mr. Bannenolla Narsimha S/o. B. Mallaiah Aged about 60 years Occ: Business,
3. Mr. B. Venkatesh S/o. B. Mallaiah Aged about 61 years Occ: Business,
4. Mr. Bannenolla Satish Kumar S/o. B. Mallaiah Aged about 55 years Occ: Business,
5. Mr. Bannenolla Narender S/o. B. Mallaiah Aged about 50 years Occ: Business,
6. Mrs. M. Kuruva Rachala Rajalaxmi W/o. M. Kuruva Bheema Raju D/o. B.Mallaiah
7. Mrs. Meenam Madhavi W/o. Meenam Mohan Rao W/o. B. Mallaiah
8. Mrs. Bannenolla Padmavathi W/o. Late B. Laxman
...Plaintiffs
And
1. The Tahsildar, Khairatabad Mandal, Hyderabad.
2. All Concerned.
...Defendants
To
ALL CONCERNED
WHEREAS the above named plaintiffs have filed above numbered suit vide O.S. No. 4564 of 2024 praying to declare the above named plaintiffs are the legal heirs of **Late Mrs. Bannenolla Narasamma W/o. Bannenolla Mallaiah** who died on 30th December 2015.
WHEREAS this Hon'ble Court ordered notice by publication in News Paper, concerning public at large and whomsoever concerned. It is hereby informed that if anybody having any objections with regard to the above prayer, they may put forth their objections before the above Hon'ble Court by 10.30 A.M. **on or before 25th October 2024**, if objections have not received by then, the suit will be decreed in accordance with law.
If anybody wants any information in this regard, they can have such information from the Advocate whose particulars are mentioned hereunder.
(BY ORDER OF THE HON'BLE COURT)
MOHAMMED ABDUL KHADER,
Advocate
Flat No. 303, Thota Plaza, Vijayanagar Colony, Hyderabad – 500 057 - **Ph:9440194851**

IN THE COURT OF THE HONBLE XIX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD.
O.S.No.1113 of 2024
Between: -
Pusa Manemma, W/o Late Pusa Bixapathi, D/o Late Tadem Balaiah, Age: 50 Years, OCC: Housewife R/O. H.NO.8-3-228/158/3, Rahamathnagar, Yousufguda, Hyderabad.500045.
...Plaintiff.
AND
R4) Tadham Sharadha, W/o Late Tadham Mallesham, Age:65 Years, OCC: house wife. R/O. H.NO. 2-3-603/10/A, Patelnagar, Amberpet. Hyderabad. 500013.
R5) Tonta Mallesh, S/o Tonta Mallaiah, Age:60 Years, OCC: employee
R6) Tadham Dayanand S/o Late Tadham Mallesham, Age.37 Occ.Pvt. employee.
R7) Tadham Mahesh, W/o Tadham Mallesham, Age. 330cc. Pvt. employee R5 to R7 are R/O. H.NO. 1-8-46/168, Shivakranthi nagar, MCH Colony. New Premnagar, Amberpet, Hyderabad. 500013.
R8) Tadham Shivakumar, S/o Tadham Mallesham, Age.26 Occ.Pvt. employee both are R/O. H.NO. 2-3-603/10/A, Patelnagar, Amberpet. Hyderabad. 500013.
...Defendants.
Whereas the above named Plaintiff filed the above suit against you and others for partition, separate possession and declaration, of Registered Sale Deed null and void and the above suit posted on 14-10-2024 at 10.30 A.M. for your appearance, either in person or through Counsel, failing which the suit will be heard and decided on merits in your absence.
By order of the Court
V.L.NARSIMHARAO VANAM
VINODKUMAR
Advocates
#Flat No. G3, HNo.4-176/4, Raghavendra Residency, Sri Satya Sai Nagar, Jillelguda, Balapur, Hyderabad.
Ph:- 9866228250

ఫారం-B
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ (లిక్విడేషన్ ప్రొసెస్) రెగ్యులేషన్స్, 2016లోని రెగ్యులేషన్ 12 క్రింద)
M/s.మాత ఎనర్జీ లిమిటెడ్ యొక్క స్టేక్ హోల్డర్స్‌కి గమనిక

వ.నెం.	వివరములు	వివరములు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	M/s. మాత ఎనర్జీ లిమిటెడ్
2.	కార్పొరేట్ డెటార్ కంపెనీ నమోదు తేది	11-02-2002
3.	కార్పొరేట్ డెటార్ నమోదు కాబడిన / రిజిస్టర్ కాబడిన అథారిటీ	ఆర్ఓసి-విజయవాడ
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ ఐడెంటిటీ నెంబరు / లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటిఫికేషన్ నెంబరు	U40109AP2002PLC038483
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రిన్సిపల్ ఆఫీస్ (ఏదేని) చిరునామా :	503, టోపాజ్ బిల్డింగ్, పంజాగుట్ట, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500082.
6.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ముగింపు తేది	18-09-2024
7.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది	18-09-2024 (NCLT ఆర్డర్ తేది) (ఆర్డర్ యొక్క ధృవీకరించబడిన కాపీ 26-09-2024 తేదీన లిక్విడేటర్ ద్వారా స్వీకరించబడినది)
8.	ఐబిబిఐతో రిజిస్టర్డ్ అయి లిక్విడేటర్ గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	కాశి శ్రీనివాస్ IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
9.	ఐబిబిఐతో నమోదైన ప్రకారం లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	1-2-37/4B, ఫ్లాట్ నెం-4బి, జైన్స్ భవానీ రెసిడెన్సీ, స్ట్రీట్ నెం.3, కాకతీయనగర్, హబ్సీగూడ, హైదరాబాద్-500007. E-Mail: Srinivaskashyap111080@gmail.com
10.	లిక్విడేటర్ తో సంప్రదించుటకు వినియోగించే చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం.104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ. E-Mail : rp.mataenergy@gmail.com
11.	క్లెయిమ్‌లు దాఖలు కొరకు చివరి తేది	26-10-2024 (26-09-2024 నుండి 30 రోజులు)

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్, IBC, 2016 యొక్క సెక్షన్ 33 క్రింద **18-09-2024న** M/s. **మాత ఎనర్జీ లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారని ఇందుమూలంగా తెలియజేయడమైనది. **సదరు ఆర్డర్ కాపీ 18-09-2024 (NCLT ఆర్డర్ తేది) ఆర్డర్ యొక్క ధృవీకరించబడిన కాపీ 26-09-2024 తేదీన లిక్విడేటర్ గారికి అందజేయబడినది.** ఎంట్రీ నెం.10 వద్ద తెలిపిన చిరునామా వద్ద లిక్విడేటర్‌కు **26-10-2024న** లేదా ఆలోగా రుజువుతో తమ క్లెయిమ్‌లను దాఖలు చేయవల్సిందిగా M/s. **మాత ఎనర్జీ లిమిటెడ్** యొక్క స్టేక్‌హోల్డర్స్‌ను ఇందుమూలంగా కోరడమైనది. ఆర్థిక రుణదాతలు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే రుజువుతో సహా తమ క్లెయిమ్‌లు దాఖలు చేయాలి. ఇతర రుణదాతలు అందరూ స్వయంగా, తపాలా ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా రుజువుతో సహా క్లెయిమ్‌లు దాఖలు చేయవచ్చును. **తప్పుదోవ పట్టించే లేదా తప్పుడు రుజువులతో క్లెయిమ్‌లు సమర్పించినచో జరిమానాలు విధించబడును.** లిక్విడేషన్ ప్రక్రియలో ఒక వాటాదారు తన క్లెయిమ్‌లను సమర్పించని పక్షంలో, కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్‌లో అటువంటి వాటాదారు సమర్పించిన కెయిమ్‌లు ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్‌రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 సెక్షన్ 38 క్రింద సమర్పించబడినట్లు పరిగణించబడుతుంది. **క్లెయిమ్ ఫామ్స్‌ను లిక్విడేషన్ ప్రోసెస్ ఫారమ్‌ల డౌన్‌లోడ్ విభాగం నుండి https://ibbi.gov.in/home/downloads** నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

తేది : 28-09-2024
ప్రదేశం : హైదరాబాద్
కాశి శ్రీనివాస్
Regd. No: IBBI/IPA-003/IPA-ICAI-N-00237/2019 -2020/12840
M/s. మాత ఎనర్జీ లిమిటెడ్ కొరకు లిక్విడేటర్

ప్రతి క్షణమూ విలువైనదే

- సిపిఆర్ సకాలంలో చేస్తే మరణాలను ఆపొచ్చు
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
గుండెపోటు వచ్చిన సమయంలో ప్రతి క్షణమూ విలువైనదనీ, సకాలంలో సిపిఆర్ చేస్తే మరణాన్ని ఆపొచ్చని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ కార్యాలయ సిబ్బందికి కిమ్స్ ఆస్పత్రి బృందం నేతృత్వంలో సిపిఆర్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా గవర్నర్ హాజరై మాట్లాడారు. సిపిఆర్ శిక్షణ ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. గుండెపోటు వచ్చిన సమయంలో, అత్యవసర పరిస్థితుల్లో ప్రతి సెకన్ కూడా లెక్కించబడుతుందనీ, తక్షణమే వారికి సిపిఆర్ అందిస్తే కార్డియాక్ అరెస్టు బాధితులు జీవించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని చెప్పారు. పౌరులందరికీ సిపిఆర్ శిక్షణను అందుబాటులో ఉంచాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఇటువంటి కార్యక్రమాలను ప్రోత్సహించడంలో వైద్యులు చొరవ తీసుకోవాలని కోరారు. రాజ్‌భవన్‌లో శిక్షణా సెషన్‌ను నిర్వహించి, సిబ్బందికి, వారి కుటుంబాలకు అవగాహన కల్పించిన డాక్టర్లను అభినందించారు. కార్యక్రమంలో గవర్నర్ ప్రధాన కార్యదర్శి బుర్రా వెంకటేశం, సీనియర్ కార్డియాలజిస్టు డాక్టర్ హైగ్రీవ్‌రావు, కిమ్స్ ఆస్పత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సంబిత్ సాహూ, వైద్యనిపుణులు పాల్గొన్నారు.

3, 4 తేదీల్లో తెలుగు వర్సిటీ ప్రవేశ పరీక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2024-25 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశాల కోసం వచ్చేనెల మూడు, నాలుగు తేదీల్లో ప్రవేశ పరీక్షలను నిర్వహిస్తుందని ఆ వర్సిటీ రిజిస్ట్రార్ భట్టు రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎఫ్ఎ శిల్పం, చిత్రలేఖనం, ఎంపిఎ నృత్యం, ఎంపిఎ జానపదం ప్రాయోగిక పరీక్షలను, ఎంఎ చరిత్ర, సంస్కృతి, పర్యాటకం కోర్సులకు, పిజి డిప్లొమా యోగా, డిప్లొమా లలిత సంగీతం ప్రాయోగిక పరీక్షను, సర్టిఫికెట్ కోర్సులు యానిమేషన్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీల ప్రవేశ పరీక్ష వచ్చేనెల మూడున బాచుపల్లి ప్రాంగణంలో నిర్వహిస్తామని పేర్కొన్నారు. వరంగల్‌లో నిర్వహించే ఎంఎ తెలుగు కోర్సుకు అక్కడి ప్రాంగణంలోనూ నిర్వహిస్తామని వివరించారు. వచ్చేనెల నాలుగన హైదరాబాద్‌లో ఎంఎ జోతిష్యం, ఎంఎ కమ్యూనికేషన్ జర్నలిజం, ఎంఎ తెలుగు కోర్సుల ప్రవేశ పరీక్షను బాచుపల్లి ప్రాంగణంలో నిర్వహిస్తామని తెలిపారు. బీఎఫ్ఎ ప్రాయోగిక పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు డ్రాయింగ్ బోర్డు, పెన్సిళ్లను వెంట తెచ్చుకోవాలని సూచించారు. శనివారం నుంచి తెలుగు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్ www.pstu.cet.org ద్వారా హాల్ టికెట్లను పొందాలని విద్యార్థులకు సూచించారు.

వ్యవసాయ సలహాల కోసం హెల్ప్‌లైన్ : గోద్రేజ్ ఆగ్రోవేట్

న్యూఢిల్లీ : ఆహార, వ్యవసాయ వ్యాపార సంస్థల్లో ఒక్కటైన గోద్రేజ్ ఆగ్రోవెట్ కొత్తగా పంటల రక్షణకు సంబంధించిన సలహాలను అందించనున్నట్లు తెలిపింది. ఇందుకోసం హలో గోద్రేజ్ పేరుతో బహుబాషల్లో నిపుణులతో సూచనలు ఇవ్వనున్నట్లు పేర్కొంది. దేశ వ్యాప్తంగా తెలుగు సహ ఎనిమిది భాషల్లో హెల్ప్‌లైన్ అందుబాటులో ఉంటుందని తెలిపింది.

సీతారామా ప్రాజెక్టును పూర్తి చేయండి

- భూసేకరణలో అలసత్వం ప్రదర్శించొద్దు
- అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
ఖమ్మం జిల్లాలోని సీతారామ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. ఆ ప్రాజెక్టు టన్నెల్, కాలువల నిర్మాణాల పనుల పురోగతిపై శుక్రవారం జలసౌధలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి నీటిపారుదల శాఖాధికారులతో ఆయన సమీక్షను నిర్వహించారు. గతనెల 15న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సీతారామ ప్రాజెక్టుకు చెందిన పంప్‌హౌజ్‌లను ప్రారంభించిన విషయం విదితమే. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... భూసేకరణ అంశంపై అలసత్వం చేయొద్దని కోరారు. అందుకు పాలనా పరమైన అనుమతులలో జాప్యం లేకుండా చూసుకోవాలన్నారు. టెండర్ల ప్రక్రియను పూర్తి చేసేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. సాంకేతికాంశాల్లో అధికారులు పరస్పరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత గడువులోగా ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ సలహాదారుడు ఆదిత్యా దాస్‌నాథ్, ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్‌పాటిల్, ఇఎన్‌సిలు అనిల్ కుమార్, నాగేందర్‌రావులతో పాటు సీతారామ ప్రాజెక్టు సిఇ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా సిఇ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి ఇంటిపై ఇడి దాడులు

- కస్టమ్స్ చెల్లించకుండా కోట్ల రూపాయల వాచీలు తెచ్చారన్న ఆరోపణలపై కేసు
- ఐదు చోట్లలో సాగుతున్న సోదాలు

పొంగులేటి ఇంటి వద్ద పోలీసుల పహారా

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నివాసం, కార్యాలయాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అధికారులు శుక్రవారం మెరుపుదాడులు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఇడి బృందాలు ఈ దాడులను ప్రారంభించాయి. విదేశాల నుంచి కోట్ల రూపాయల కస్టమ్స్‌ను ఎగవేసి వాచీలను తీసుకొచ్చారనే సంబంధిత అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఇడి అధికారులు మంత్రి నివాసం, కార్యాలయాలపై దాడులు నిర్వహించింది. ముఖ్యంగా, సింగపూర్ నుంచి చెన్నై పోర్టుకు గుట్టుచప్పుడు కాకుండా నవీన్‌కుమార్ అనే వ్యక్తి అత్యంత ఖరీదైన పది వాచీలను తరలించినట్టు గతంలో కస్టమ్స్ అధికారులు గుర్తించారు. ఇందులో నుంచి రెండు వాచీలను మంత్రి శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు హర్షరెడ్డికి చేరినట్టు కస్టమ్స్ దర్యాప్తులో తేలినట్టు సమాచారం. ఒక్కో వాచ్ విలువ రూ.1.78 కోట్లుగా కస్టమ్స్ అధికారులు గుర్తించారు. మిగతా వాచీలను ఫహెర్దీన్ ముబీన్ అనే వ్యక్తికి చేరినట్టు తెలుస్తున్నది. కాగా, ఈ వాచీలకు సంబంధించి కస్టమ్స్ సుంకాన్ని చెల్లించకుండా ఎగవేసినట్టు సంబంధిత అధికారులు ఇడి ఆఫీసర్లకు ఫిర్యాదు చేశారు. వారిచ్చిన ఫిర్యాదు మేరకు మనీలాండరింగ్ చట్టం కింద కేసులను నమోదు చేసుకొని రంగంలోకి దిగిన ఇడి అధికారులు.. మంత్రి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన జూబ్లిహిల్స్‌లోని నివాసంతోపాటు హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయాలు, ఆయన కుమార్తె నివాసాల్లో ఆకస్మిక సోదాలను నిర్వహించారు. ఇందుకోసం ఢిల్లీ నుంచి ప్రత్యేకంగా వచ్చిన ఐదు బృందాలు ఈ సోదాల్లో పాల్గొన్నాయి. ఈ సోదాలు రాత్రి పొద్దుపోయేంతవరకు కొనసాగాయి. సోదాలు జరిగే సమయంలో మంత్రి పొంగులేటి నివాసంలో లేరు. అయితే, ఈ సోదాల్లో అధికారులు స్వాధీనపర్చుకున్న అంశాలకు సంబంధించి ఇడి కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేయనున్నదని సమాచారం.

శ్రమదోపిడీ సహించం

- 28న కలెక్టరేట్ల వద్ద ధర్నాలు
- 30న చలో లేబర్ కమిషనరేట్
- బిఆర్ఎస్, కాంగ్రెస్ విధానాల్లో తేడా లేదు
- కార్మిక చట్టాలు అమలు చేయాలి
- సిఐటియు రాష్ట్ర నేతల డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, క్యాజువల్, టెంపరరీ, డైలీవేజ్, అప్రెంటీస్, పీస్‌రేటెడ్, హోమ్‌బేస్డ్ వంటి రకరకాల పేర్లతో పలు ప్రభుత్వ శాఖల్లో జరుగుతున్న కార్మిక, ఉద్యోగ శ్రమ దోపిడీని సహించేదిలేదని సిఐటియు తెలంగాణ రాష్ట్ర శాఖ హెచ్చరించింది. వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కనీస వేతనాలు పెంచి, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారంనాడిక్కడి ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఉపాధ్యక్షులు భూపాల్, ఎస్వీ రమ, కార్యదర్శి జె వెంకటేష్ మాట్లాడారు. డిమాండ్ల సాధన కోసం భవిష్యత్ పోరాట కార్యక్రమాలను ప్రకటించారు. ఈ నెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ధర్నాలు, 30న చలో లేబర్ కమిషనరేట్ పేరుతో మహాధర్నా నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో వేర్వేరు పేర్లతో పనిచేస్తున్న అసంఘటితరంగ కార్మికులు, ఉద్యోగులందరినీ ఏకం చేయాలనే సిఐటియు జాతీయ నాయకత్వం పిలుపు మేరకు సెప్టెంబర్ మాసంలో పలు రూపాల్లో ఆందోళనలు నిర్వహించినట్టు వారు తెలిపారు. పై తేదీల్లో జరిగే ఆందోళనల్లో అన్ని వర్గాలు, రంగాల కార్మికులు ఐక్యంగా పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలనీ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రయివేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. వలస కార్మికుల చట్టం అమలు చేయాలనీ, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, ఉద్యోగ భద్రత, పిఎఫ్, ఇఎస్ఐ వంటి చట్టబద్ధ సౌకర్యాలన్నీ కల్పించాలని కోరారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాలనే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా కొనసాగిస్తున్నదని విమర్శించారు. గత ప్రభుత్వం ఇచ్చిన కనీస వేతనాల ఉత్తర్వులనే, తాజాగా ప్రస్తుత ప్రభుత్వం మళ్లీ ఇచ్చిందని గుర్తుచేశారు. కొత్త ఉత్తర్వుల్లో కనీస వేతనాలు పెంచలేదన్నారు. సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ సంస్థలు, పురపాలక, గ్రామపంచాయతీలు, విద్య, వైద్యరంగాలు, యూనివర్సిటీల్లో వివిధ పేర్లతో కార్మిక, ఉద్యోగ శ్రమదోపిడీ కొనసాగుతున్నదని ఉదహరించారు. వీరందరినీ ఏకతాటిపైకి తెచ్చి, సర్వీసుల క్రమబద్ధీకరణతో సహా ఇతర డిమాండ్లన్నీ సాధించుకోవడమే తమ ముందున్న ప్రథమ కర్తవ్యమని నాయకులు స్పష్టంచేశారు. పై తేదీల్లో జరిగే ఆందోళనల ద్వారా ప్రభుత్వం స్పందించకుంటే, భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తేల్చిచెప్పారు. పెట్టుబడుల ఆకర్షణ పేరుతో పారిశ్రామికవేత్తలకు రెడ్‌కార్పెట్ పరుస్తూ, కార్మిక హక్కుల్ని ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. సెజ్‌ల్లో పరిస్థితులు మరింత పాశవికంగా ఉన్నాయనీ, కార్మిక శాఖ పెట్టుబడిదారుల ఫెలిసిటేషన్ సెంటర్‌గా మారి, కార్మిక సమస్యల్ని పట్టించుకోవట్లేదని విమర్శించారు.

పిక్సెల్లాయిడ్ స్టూడియోస్‌కు ఎమ్మీ అవార్డు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
తమ సంస్థ ఎమ్మీ అవార్డును అందుకోవడం ద్వారా ఓ నూతన మైలురాయిని సాధించినట్లయ్యిందని హైదరాబాద్‌కు చెందిన పిక్సెల్లాయిడ్ స్టూడియోస్ తెలిపింది. డిస్నీలో వస్తున్న 'షోగన్'కు 'అత్యుత్తమ ప్రత్యేక విజువల్ ఎఫెక్ట్స్' చేసినందుకు తమకు ఈ గుర్తింపు లభించిందని పిక్సెల్లాయిడ్ స్టూడియోస్ వ్యవస్థాపకుడు, విఎఫ్ఎక్స్ స్టూడియో హెడ్ రాజ్ పోతుల పేర్కొన్నారు. ఈ షో కోసం 150 మందితో కూడిన బృందం 2,800 పైగా విఎఫ్ఎక్స్ షాట్‌లపై అవిశ్రాంతంగా పని చేసిందన్నారు. కష్టమైన 3డి సెట్ ఎక్స్‌టెన్షన్‌ల నుంచి విజువల్ ఎఫెక్ట్‌ల వరకు ఎంతో వర్క్ చేశామన్నారు. విఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ మైఖేల్ క్లైట్ గతంలో శ్రీరామరాజ్యం, బిజినెస్ మేన్ తదితర భారతీయ చిత్రాలకు పిక్సెల్లాయిడ్‌తో కలిసి పని చేశారన్నారు. ఈ బృందం అంకితభావం ఎనలేనిదన్నారు.

ప్రవాసీ తెలంగాణవాసులకు అండగా ఉంటాం

- సమస్యల పరిష్కారానికి ఇది దోహదపడుతుంది
- ఉత్తర తెలంగాణ ఎమ్మెల్యేలతో సలహా కమిటీ: మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రజాభవన్‌లో ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
ప్రవాసీ తెలంగాణవాసులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సమస్యలను పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జోతిరావు పూలే ప్రజా భవన్‌లో ప్రవాసీ ప్రజావాణి (గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కోసం) ప్రత్యేక కౌంటర్‌ను మంత్రి ప్రారంభించారు. గల్ఫ్ దేశాల్లో ఇబ్బందులు పడుతున్న షేక్ హుస్సేన్ కుటుంబం నుంచి మొదటి అభ్యర్థనను మంత్రి పొన్నం స్వీకరించారు. సమస్యలను వివరించేందుకు గల్ఫ్ కార్మికులు, ఎన్నారైల కుటుంబాల నుంచి పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎన్నికల్లో చెప్పినట్టు నాలుగు అంశాలపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. మొదటిది ప్రజా భవన్‌లో ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించామని వివరించారు.

గల్ఫ్ దేశాలకు తెలంగాణ నుంచి పెద్ద ఎత్తున ఉపాధి కోసం వెళ్తారని అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ప్రమాదంలో చనిపోయిన గల్ఫ్ కార్మికుల కుటుంబాలకు రూ.ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ఇప్పటికే ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని గుర్తు చేశారు. వారి కుటుంబాల పిల్లల చదువులకు ఇబ్బందులేకుండా గురుకులాల్లో సీట్లు కల్పిస్తున్నామని చెప్పారు. గల్ఫ్ కార్మికుల కోసం ఉత్తర తెలంగాణ ప్రాంతం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యేలతో సలహా కమిటీని ఏర్పాటు చేస్తామని అన్నారు. తన నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహిస్తే తొమ్మిది వేల మంది వచ్చారని వివరించారు. విదేశాల్లో ఉపాధి అవకాశాల కోసం వెళ్లే వారికి అక్కడి చట్టాల గురించి తెలియడం లేదన్నారు. వారికి అవగాహన కల్పించాలనీ, వాటిపై విస్తృత సమాచారం అందించాలని సూచించారు. ప్రజలను మోసం చేస్తూ విదేశాలకు పంపించి అక్కడ ఇబ్బందులు పడేలా చేస్తున్నారని అన్నారు. అలాంటి వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సంస్థలున్నాయనీ, అక్కడ శిక్షణ పొంది విదేశాలకు ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు బి మహేష్‌కుమార్‌గౌడ్, ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి, ఎమ్మెల్సీ టి జీవన్‌రెడ్డి, పిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ వినోద్ కుమార్, ప్రజావాణి నోడల్ అధికారులు, ఇతర ఎన్నారై విభాగం నేతలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 365 దరఖాస్తులు

మహాత్మాజోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 365 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 105, విద్యుత్ శాఖకు సంబంధించి 58, ఎస్‌సి సంక్షేమ శాఖకు సంబంధించి 42, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 29, మైనార్టీ సంక్షేమ శాఖకు సంబంధించి 26, ప్రవాసీ ప్రజావాణి ద్వారా 22, ఇతర శాఖలకు సంబంధించి 83 దరఖాస్తులు అందాయని ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి చిన్నారెడ్డి దరఖాస్తులను స్వీకరించారని పేర్కొన్నారు.

మహిళలను శక్తివంతంగా తయారు చేసేందుకు కృషి

- సరస్ ఫెయిర్ ప్రారంభోత్సవంలో మంత్రి సీతక్క

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
మహిళలను శక్తివంతంగా తయారు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని నెక్లెస్‌రోడ్‌లోని పీపుల్స్ ప్లాజాలో పలు రాష్ట్రాల గ్రామీణ స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళా ఓరియంటేషన్‌తో కాంగ్రెస్ సర్కారు పనిచేస్తుందని చెప్పారు. ఆ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేశామన్నారు. వారి కన్నీళ్లు, కష్టాలు తుడిచి, కోటీశ్వర్లను చేసే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్ఫూర్తితో ఆర్థికంగా బలోపేతం చేసే లక్ష్యంతో వివిధ పథకాలను తీసుకొచ్చామన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తున్నదని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ వ్యాఖ్యలను గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తుందనీ, రూ.500లకే గ్యాస్ సిలిండర్‌ను అందజేస్తుందనీ, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు విద్యుత్‌ను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనులను మహిళా సంఘాలకి అప్పగించామన్నారు. స్వయం సహాయక సంఘాలకు లక్ష కోట్ల రుణాలిచ్చే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని చెప్పారు. 17 రకాల వ్యాపారాల్లో మహిళలను ప్రోత్సహించే విధంగా మహిళా శక్తి కార్యక్రమాన్ని దిగ్విజయంగా అమలు చేస్తున్నామన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులకు శిల్పారామంలో మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, వరంగల్ మేయర్ గుండు సుధా రాణి, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి సెక్రటరీ లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పలు బ్యాంకుల ఉన్నతాదికారులు పాల్గొన్నారు.

మూసీ నిర్వాసితులతో డ్రామా రాజకీయాలు

- ఈటలపై చనగాని దయాకర్ ఫైర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
సుందరీకరణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళన చేపడుతున్నదని టిపిసిసి అధికార ప్రతినిధి చనగాని దయాకర్ తెలిపారు. నిర్వాసితులతో రాజకీయాలు చేయడం ఆపేయాలంటూ బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను హెచ్చరించారు. మూసీ నిర్వాసితులకు సిఎం అండగా ఉన్నారని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిర్వాసితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను కేటాయించేందుకు ప్రక్రియ చేపడుతుందని గుర్తు చేశారు. మూసీ నిర్వాసితులతో ఈటల రాజేందర్ ధర్నా చేయడం సిగ్గు చేటన్నారు. ప్రజా ప్రభుత్వంలో ఏ ఒక్క పేదవారికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతున్నదని తెలిపారు. మూసీ అంటే మురికి కాదు మంచి నీరు అని అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం మూసీ పరివాహక సంస్థను ఏర్పాటు చేసి ప్రక్షాళన పేరుతో దగా చేసిందని విమర్శించారు. ప్రకృతితో కూడిన హైద్రాబాద్ బ్రాండ్‌ను పెంచేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదని పేర్కొన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నాయని విమర్శించారు.

29న కులాంతర వివాహితుల రాష్ట్ర సదస్సు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
కుల మతాంతర వివాహం చేసుకున్న దంపతులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం రూ. పది లక్షలు ఇవ్వాలనీ, దంపతుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరుతూ సెప్టెంబర్ 29న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు జరగనున్నదని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు, రాష్ట్ర కార్యదర్శి ఎం దశరథ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజ్యాంగం నిర్దేశించిన ప్రకారం కుల, మతాంతర వివాహం చేసుకున్న దంపతులను ప్రభుత్వాలు ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. కుల నిర్మూలనలో కులాంతర వివాహాలు మొదటి మెట్టు లాగా ఉపయోగపడతాయని తెలిపారు. కులాంతర వివాహితులకు ప్రత్యేక రక్షణ చట్టం చేయాలనీ, కుల గణన చేపడుతున్న సందర్భంలో కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారి గణన చేపట్టాలని డిమాండ్ చేశారు. సదస్సులో ముఖ్య అతిథిగా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రాధా రాణి, మాజీ జస్టిస్ చంద్రకుమార్ ఇతర ప్రముఖులు పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు.

డాక్టర్ బాత్రాస్‌లో ఎక్సోసోమ్ ఆధారిత చికిత్స

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
వంశపారంపర్యంగా వచ్చే జుట్టు రాలడం సమస్య కోసం తొలిసారి ఎక్సోసోమ్ ఆధారిత చికిత్స అయిన కట్టింగ్ ఎడ్జ్ క్సోజెన్ థెరపీని అందుబాటులోకి తెచ్చామని డాక్టర్ బాత్రాస్ వైస్ చైర్మన్, ఎండి డాక్టర్ అక్షయ్ బాత్రా తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన ఎక్సోజోమ్ ఆధారిత టార్గెట్ హెయిర్ ట్రీట్‌మెంట్‌ను హైదరాబాద్‌లో ప్రారంభించామన్నారు. ఇది పురుషులు, స్త్రీలలో వంశపారంపర్యంగా వచ్చే జుట్టు రాలడాన్ని ఆపడానికి రూపొందించబడిందన్నారు. మూడు నెలల్లో ఫలితం కనబడుతుందని తెలిపారు.

ధర్నాలో మాట్లాడుతున్న హరీశ్‌రావు

దసరాలోపు రుణమాఫీ చేయాల్సిందే..!

- లేకుంటే రైతులతో కలిసి సచివాలయం ముట్టడిస్తాం ధర్నాలో హరీశ్ రావు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
దసరాలోపు రైతులందరికీ రుణమాఫీ చేయాలని, లేదంటే రైతులందరితో కలిసి సచివాలయం ముట్టడిస్తామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్క రైతుకూ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో రైతులు నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ సిఎంగా ఉన్నప్పుడు రైతులు ఏ విధంగా ఉండేవారు, కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి ఎలా ఉందనేది అందరికీ అర్థమవుతోందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి కాళేశ్వరం కూలిపోయిందని అంటున్నారని, అది కూలిపోతే.. రంగనాయక సాగర్, మల్లన్న సాగర్‌కు నీళ్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి కూలగొట్టుడు తప్ప.. కట్టుడు తెలియదని, కాళేశ్వరంలో 100 భాగాలు ఉంటాయని, ఒక్క భాగంలో 160 పిల్లర్లలో రెండు పిల్లర్లకి చిన్న పగుళ్లు వచ్చాయని, దానికే మొత్తం కూలిపోయిందని అబద్ధ ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 100 భాగాల కాళేశ్వరంలో మూడు బ్యారేజీలు, 19 పంప్ హౌస్‌లు, 18 రిజర్వాయర్లు, సొరంగాలు, కాలువలు, పైపులైన్లు ఉన్నాయని చెప్పారు. తన ఎమ్మెల్యే పదవి కంటే రైతులకు రుణమాఫీ కావడమే తనకు ముఖ్యమని, పదవి కంటే అవ్వ తాతలకు రూ.5 వేల పెన్షన్ రావడం తనకు ఆనందమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికలప్పుడు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేంత వరకు తాను నిద్రపోనని, సిఎంను నిద్రపోనివ్వనని హెచ్చరించారు. ధర్నాలో మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, వేలేటి రాధా కృష్ణ శర్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఆనగోని లింగం గౌడ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మల్లన్న సాగర్ నిర్వాసితులకు ప్యాకేజీ డిమాండ్

- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి
- నిర్వాసితులతో కలిసి మంత్రులకు వినతి పత్రాలు అందజేత

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
గజ్వేల్ పట్టణంలో ఉన్న మల్లన్న సాగర్ నిర్వాసితులకు పూర్తిస్థాయి ప్యాకేజీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరినట్టు గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నర్సారెడ్డి కోరారు. శుక్రవారం మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయం నిర్వాసితులతో కలిసి మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ఇతర మంత్రులను కలిసి సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో ఉన్న రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ జలాశయాలతో గ్రామాలు, భూములు కోల్పోయిన వారికి అందాల్సిన పరిహారాన్ని పూర్తి స్థాయిలో అందిస్తామని మంత్రులు భరోసా ఇచ్చినట్టు తెలిపారు. మల్లన్న సాగర్‌లో భూములు కోల్పోయిన వారికి రుణమాఫీ విషయంలో ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. యువతకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. ప్రతి గ్రామంలో శ్మశానవాటికల నిర్మాణాలకు కృషి చేస్తామని చెప్పారు. 60 ఏళ్లు పైబడిన మహిళలు, పురుషులకు ప్యాకేజీలు రాని వారికి అందజేస్తామన్నారు. వ్యవసాయ భూములకు రావల్సిన పట్టా, పోరంబోకు భూములకు నష్టపరిహారం ఇచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు.

అమ్యూజింగ్ పార్కును ప్రారంభిస్తున్న నాగచైతన్య

'వండర్‌లా'లో రెండు కొత్త రైడ్‌ల ఏర్పాటు

- ప్రారంభించిన సినీ నటుడు నాగ చైతన్య

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో
ప్రముఖ అమ్యూజింగ్ పార్కు వండర్‌లా హైదరాబాద్‌లో రెండు కొత్త రైడ్‌లను ఏర్పాటు చేసింది. వీటిని శుక్రవారం సినీ హీరో నాగ చైతన్య లాంఛనంగా ప్రారంభించారు. అత్యాధునిక సాంకేతికతో హైపర్‌వర్స్, జి-ఫాల్ రైడ్‌లను అదనంగా జోడించామని వండర్‌లా హాలిడేస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అరుణ్ కె చిట్టిలపిల్లి తెలిపారు. హైదరాబాద్‌లో ఇలాంటి అమ్యూజింగ్ పార్కు ఉండటం సంతోషకరమని.. తనకు బాగా నచ్చిందని నాగ చైతన్య అన్నారు. "జి-ఫాల్, ఒక ఎత్తైన ఫ్రీ-ఫాల్ రైడ్, 40 మీటర్ల ఎత్తులో ఉంటుంది. గుండ్రంగా చుట్టూ కూర్చున్న 12 మంది రైడర్‌లతో, ఉద్విగ్నమైన రీతిలో, అధిక థ్రిల్ పంచుతూ పడిపోతున్నట్లుగా ఉండి.. ఇది అడ్రినలిన్ ప్రేమికులకు సరికొత్త అనుభూతిని అందిస్తుంది. హైపర్‌వర్స్ అత్యాధునిక మెటావర్స్ 3డి థియేటర్ అనుభవాన్ని అందిస్తుంది. 8కె హై-రిజల్యూషన్ డిస్‌ప్లే, 360 డిగ్రీస్ సరౌండ్ సౌండ్ మరియు 270 డిగ్రీస్ లైట్, షాడో డిజైన్‌ను కలిగి ఉంటుంది. ఇది అద్భుతమైన 3డి విజువల్స్‌తో ఉత్కంఠభరితమైన రీతిలో ఎగిరే దృశ్యాలలోకి అతిథులను తీసుకుని వెళ్తుంది." అని అరుణ్ తెలిపారు. ఇటీవలే భువనేశ్వర్‌లో కొత్త అమ్యూజింగ్ పార్కును ప్రారంభించామని.. త్వరలోనే చెన్నైలోనూ అందుబాటులోకి తేనున్నామన్నారు. రాబోయే కాలంలో రూ.500 కోట్ల పెట్టుబడులను లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ధీరన్ చౌదరి, హైదరాబాద్ పార్కు హెడ్ మధుసుధన్ గుత్తా తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తులో శాశ్వత ఉద్యోగాలకు స్వస్తి

- ఫిక్కీ సమ్మిట్‌లో నిపుణులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో
భవిష్యత్తులో శాశ్వత ఉద్యోగాలు కానరాకపోవచ్చని టిఎంఐ గ్రూపు చైర్మన్, హెచ్ఆర్ నిపుణులు టి మురళీధరన్ అన్నారు. ఫిక్కీ ది హెచ్ఆర్ ఎవల్యూషన్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగం చేసే పద్ధతులు మారనున్నాయన్నారు. పూర్తి సమయం, శాశ్వత ఉద్యోగుల పద్ధతి సమీప భవిష్యత్తులో ఉండకపోవచ్చన్నారు. పరిస్థితులకు అనుగుణంగా మార్చుకునేలా పార్ట్‌టైం, కాంట్రాక్టు, గిగ్, ఔట్ సోర్సింగ్ కార్మికులు పెద్ద సంఖ్యలో రానున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కువ మంది మహిళలు చదువుకుంటున్నారు.. కానీ తక్కువ మంది పని చేయాలని అనుకుంటున్నారన్నారు. మగ యువత కూడా ఇంట్లో కూర్చొని పని చేయడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ వైస్ చైర్మన్ శ్రీని రాజు చింతలపాటి, శ్రీనిధి స్కూల్ హెడ్ మాల్కం నికల్సన్ తదితరులు పాల్గొని హెచ్ఆర్‌లోని కొత్త పోకడల గురించి మాట్లాడారు.